నేటి దినపత్రిక సూర్య
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామారాజు జిల్లా
గురువారం,6 జూన్ 2024



## మాజీ హెూంమంత్రి, ఎమ్మెల్యే చినరాజప్పను కలిసిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు 'కొమ్మన'



**పెద్దాపురం, రూరల్,మేజర్‌న్యూస్:** మాజీ హెూంమంత్రి మరియు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను బుధవారం పెద్దాపురం పట్టణంలోని చినరాజప్ప క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు సీనియర్ హైకోర్టు న్యాయవాది, సూర్యదినపత్రిక ఉభయగోదావరి జిల్లాల బ్యూరో కొమ్మన సతీష్ మర్యాదపూర్వకంగా కలుసుకుని ఎమ్మెల్యే చినరాజప్పచే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్మన సతీష్ తెలుపుతూ మూడవసారి అఖండ మెజార్టితో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఎంతో అభినందనీయమని, అలాగే త్వరలో రాష్ట్ర మంత్రి వర్గంలో సముచితమైన స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల చిన్న, దంగేటి నరసింహమూర్తి, నడిపిల్లి వీరభద్రరావు, పెద్దాపురం డివిజన్ సూర్య ఇన్‌చార్జి పచ్చిపాల ప్రసాదరావు, పెద్దాపురం సూర్య పత్రికా విలేఖరి పాశిల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# జయహెూ మద్దిపాటి...!

- గోపాలపురం ఎమ్మెల్యేగా మద్దిపాటి విజయదుందుబి
- సమీప ప్రత్యర్థి తానేటి వనితపై 26,784 ఓట్లు మెజారిటీతో గెలుపు
- 18రౌండ్‌లోనూ అధిక్యం కనపరుస్తూ వచ్చిన మద్దిపాటి
- పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 1,14,420 ఓట్లు
- హెూంమంత్రి వనితకు తప్పని ఓటమి.. 87,636ఓట్లకే పరిమితం
- పోటీ చేసిన 10మందిలో 8మందికి దక్కని డిపాజిట్లు
- మద్దిపాటి ఓటు శాతం 54.06, వనిత ఓటు శాతం 41.4

**గోపాలపురం,మేజర్‌న్యూస్:**గోపాలపురంనియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు ఘన విజయం సాధించారు. అనేకమైనవ్యతిరేకతలు,ఛీత్కారాల,అవమానాలు, అభ్యంత రాల నడుమ సాగిన ఆయన ఎన్నికల ప్రయాణం గొప్పవిజయానికి నాంది పలికింది. మెజార్టీ సర్వేలు తానేతి వనితే మళ్లీ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పినా ఓటర్లు మాత్రం మద్దిపాటి వెంకటరాజుకే పట్టం కాట్టారు. విశ్లేషకులు, సర్వేలఅంచనాలు తారుమారైన వేళ వెంకటరాజు విజయం తథ్యమయ్యింది. నియోజకవర్గంలో అడుగు పెట్టింది మొదలు...ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే వరకుఆయనకుఅనేకమైనవ్యతిరేకతలు చుటుట్టుముట్టాయి. మద్దిపాటిని మార్చాలంటూ సొంత పార్టీ కార్యకర్తలు, నాయకులు సాక్షాత్తు చంద్రబాబు కాన్వాయినే అడ్డుకునే పరిస్థితి నెలకొన్నా వాటన్నిటిని అధిగమించి మద్దిపాటి విజయకేతనం ఎగురవేయడం సామాన్యమైన విషయం కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- 26వేల మెజార్టీతో విజయం ..** గోపాలపురం నియోజకవర్గంలో మద్దిపాటి వెంకటరాజు ఆయన సమీప ప్రత్యర్థి అయిన తానేటి వనిత మీద 26,784ఓట్లమెజార్టీతో గెలుపొందారు. మొత్తం నియోజకవర్గంలో 2,42,673 ఓట్లరు ఉండగా 1,79,445 ఓట్లు పోలయ్యాయి. ఇందులో మద్దిపాటి వెంకటరాజు 1,14,420 ఓట్లు రాగా..తానేటి వనితకు 87,636 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో 10మంది అభ్యర్థులు పోటీచెయ్యగా మరో 8 మందికి డిపాజిట్లు కూడా రాలేదు. మద్దిపాటి ఓటుశాతం 54.06 కాగా వనిత ఓటు శాతం 41.4శాతంగా ఉంది. నోటాకు 4500 ఓట్లు వేశారు.పోస్టల్ బ్యాలెట్‌లో మద్దిపాటికి 744ఓట్లు రాగా తానేటి వనితకు 487ఓట్లు పోలయ్యాయి.



**-సాఫ్ట్‌వేర్ నుంచి ఎమ్మెల్యేగా..**అత్యంత పేదకుటుంబంలో నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో జన్మించిన మద్దిపాట వెంకటరాజు కటిక పేదరికాన్ని అనుభవించి.. కష్టాలు,నష్టాలకు ఓర్చుకుని తన స్వశక్తితో అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే స్థాయికి ఎదిగారు. ఆయనకు ఎదురైన ఒక సంఘటనతో 10ఏళ్ల క్రితం ఆ ఉద్యోగానికి రిజైన్ చేసి చంద్రబాబుతో కలిసి నడిచారు. 2019లోనే గోపాలపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించినా అనివార్య కారణాల వల్ల అప్పట్లో రాలేదు. కొంత కాలం తెదేపా కేంద్ర కార్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన పెద్దల ఆశిస్సులతో 2023లో గోపాలపురం నియోజకవర్గంలో అడుగుపెట్టారు. అనంతరం గోపాలపురం ఇన్‌ఛార్జిగా కూడా అధిష్ఠానం ఆయన్ను ప్రకటించింది.

అప్పటి నుంచి దాదాపు 16మాసాల కాలం పాటు సొంతపార్టీనాయకులనుం చేతీవ్రమైన వ్యతిరేకతలు ఎదుర్కొన్నారు. బాగా చదువుకున్న వ్యక్తి కావడం, స్వహతాగా తెలివితేటలు ఉండడంతో కొంత మంది పార్టీ పెద్ద నేతలు ఆ విషయాన్ని జీర్ణించుకోలేకపోయారు. మద్దిపాటికి గోపాలపురంలో టికెట్టు ఇస్తే తమను తొక్కేస్తాడనే భావనతో మద్దిపాటి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. ఈ విషయం చంద్రబాబు దృష్టికి అనేక సార్లు వెళ్లింది. ఎన్నికలు మరో నెలరోజుల్లో జరుగనుండగా కూడా చంద్రబాబు కాన్వాయిని అడ్డుకున్నారు. అయినా ఓపికతో వ్యవహరించిన మద్దిపాటి విజయంపై ఆశతోనే అడుగులు ముందుకు వేశారు. చివరికి ఆయన్ను విజయం వరించింది.

## 'గిడ్డి' విజయంతో మిన్నంటిన సంబరాలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మొదటిసారిగా రాజకీయ రంగప్రవేశం చేసి అన్ని వర్గాలవారి మన్నలు పొంది శాసనసభ్యునిగా విజయదుందుభి మోగించిన నాయకుడిగా గిడ్డి సత్యనారాయణ నిలిచారు. గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఈ నెల 4న వెలువడిన ఎన్నికల ఫలితాలలో పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీకి చెందిన ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఘనవిజయం సాధించారు. నియోజవర్గంలో 1,98,602 ఓట్లకుగాను 99,943మంది పురుషులు, 98,653మంది మహిళలు, 6గురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. 1,62,536 ఓట్లు నమోదు కాగా ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకు 96,108 ఓట్లు, వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావుకు 62,741 ఓట్లు పోలయ్యాయి. దీంతో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ 33,367 ఓట్లతో భారీ మెజార్టీ సాధించారు. తన సమీప అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావుపై 33,367 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. దీంతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ఆనందోత్సవాలతో, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు చేసుకున్నారు. ఇంతటి ఘన విజయం సాధించడంతో అంబాజీపేటలోని వెంకటరాజు ఆయిల్ మిల్లు ఆవరణలో కేకను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు, దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, అరిగెల బలరామ్మూర్తి, రవణం రాము, కొర్లపాటి గోపి, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మట్టపర్తి సోమేశ్వరరావు, దొమ్మేటి శ్యామ్, నేదునూరి కళ్యాణ్, సుంకర పేరయ్య నాయుడు, దొమ్మేటి రామారావు, కత్తుల బాబులు, పబ్బినీడి రాంబాబు, జల్లి బాలరాజు, సుంకర బాలాజీ, దొమ్మేటి సాయికృష్ణ, కొల్లూరి దివాకర్, మట్టపర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి సుబ్రహ్మణ్యం, సూదాబత్తుల రమేష్, సూదాబత్తుల రవి, కమిడి అబ్బు, అధికారపు బాబి, యర్రంశెట్టి వీరభద్రరావు, నయినాల ప్రభాకర్, మేడిది చిన్న, వంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ
### - ధన్యవాదాలు తెలిపిన ఏఎస్పీ




**రంపచోడవరం మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జూన్ 4న జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతగా ముగిసిన నేపథ్యంలో బందోబస్తులో పాల్గొన్న పోలీస్ అధికారులను రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి, ప్రత్యేకంగా అభినందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో మే13 న జరిగిన ఎన్నికల పోలింగ్ నాటి నుండి జూన్ 4న కౌంటింగ్ డే వరకు రంపచోడవరం సబ్ డివిజన్ పరిధిలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి, పేర్కొన్నారు. ఈ సందర్భంగా బందోబస్తులో పాల్గొన్నటువంటి సీఐలకు, ఎస్ఐలకు, హెూంగార్డ్, మహిళా, కానిస్టేబుల్, రంపచోడవరం సబ్ డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రికల్ మీడియాకి మరియు ప్రజలందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని లేని పక్షంలో రానున్న కాలంలో మానవ, జీవరాశులు మరింత ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పర్యావరణ వేత్తలు తమ అభిప్రాయంలను వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడ ప్రాంతంలోని కోరంగిలో ఉన్న మడ అడవిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.భరణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ శాఖ, అటవీ శాఖలు ఎంతో కృషి చేస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి పర్యావరణంను ఆస్వాదించి ఏ విధంగా రక్షించుకోవాలో తెలుసుకోవాలని భరణి సూచించారు. పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నదులు వెళ్లి సముద్రంలో కలిసిన చోటనే మడ చెట్టు జీవిస్తుందని అందువల్ల మడ అడవులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎక్కువగా కార్బన్ తీసుకొని ఆక్సిజన్ విడుదల చేసి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాలని చెట్టు, నీరు నిరంతరం కాపాడుకోవాలని బొలిశెట్టి కోరారు. ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేషనల్ ఎన్విరాన్మెంట్ డైరెక్టర్ చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడలో కోన ప్రాంత ఏరియాలో పచ్చదనం చాలా తక్కువ ఉందని దానిపై దృష్టి పెట్టి అక్కడ పర్యావరణకు పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర, ఎస్డిఎఫ్ఓ టి అనూష, ఎఫ్ఆర్ఓ ఎస్-ఎస్ఆర్ వరప్రసాద్, పెసింగి ఆదినారాయణ, పిల్లారిశెట్టి రాజేశ్వరి, దుగ్గన బాబ్జి, డాక్టర్ కిరణ్, ఆకుల శ్రీనివాస్, ఆట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత
## -డాక్టర్ బిఈవిఎల్ నాయుడు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవ నేపథ్యం అయిన " భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు డ్రాఫ్ట్ రేస్‌లైన్స్ " గురించి వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం వైపు అడుగులు వేయాలని, పర్యావరణం పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి అని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ హిత కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించడం లో ప్రతి పౌరుడు విరివిగా మొక్కలు నాటి స%శీ%రక్షించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు కోరింగ అభయారణ్యంలో కాకినాడ అటవీ శాఖ వారు




ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం- 2024 "పర్యావరణ దినోత్సవం " సదస్సులో పాల్గొన్నారు. విద్యార్థులను జిల్లా అటవీ శాఖ అధికారి భరణి ఐఎఫ్ఎస్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు, అధ్యాపకులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు
## - టీడీపీ రూరల్ కో-కన్వీనర్ కటకంశెట్టి బాబీ

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గ కూటమి (జనసేన) అభ్యర్థి పంతం వెంకటేశ్వరవు (నానాజీ) అత్యంత మెజారిటీతో బ్రహ్మరదం పట్టడం అభినందనీయమని కాకినాడ రూరల్ టీడీపీ కో- కన్వీనర్ కటకంశెట్టి బాబీ పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ లో కూటమి విజయం సాధించడం తో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పార్టీ విధానాలు వలన జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేక వలన ఇంత మెజారిటీ ప్రజలు ఇచ్చారన్నారు. యువగళం కోసం లోకేష్ గురించి వైసీపీ పార్టీ నాయకులు అనేక హేళన చేశారని అన్నారు. లోకేష్ పప్పు అసలు గెలవలేడు అని అనేక మాటలు అన్నారని ఇప్పుడు లోకేష్ అత్యంత మెజారిటీతో గెలవడం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. సినీనటి రోజాకి రాజకీయ భవిష్యత్తు పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అలాంటి రోజా చంద్రబాబు నాయుడుపై లోకేష్‌పై చాలా మాటలు మాట్లాడింది, ఇప్పుడు మాట్లాడు రోజా అని బాబీ చురకలు అంటించారు. వైసీపీ మంత్రులు ఎవ్వరికి వారి శాఖ లు పైన అవగాహనా లేకే పాలన భ్రష్టు పట్టిందన్నారు. అందులో అనిల్ కుమార్ యాదవ్ ముందువరసలో ఉంటాడన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పోలవరం ప్రాజెక్ట్ పనులు ఒక్క అడుగు కూడ ముందుకు జరగలేదన్నారు. జగన్నాథ రథ చక్రాలతో ప్రతిపక్ష నాయకులను



తొక్కేస్తాము అని అనిల్ కుమార్ యాదవ్ రాజకీయ అహంకారంతో మాట్లాడితే ప్రజలు ఓట్లు రూపంలో బుద్ధి చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ సమయంలో రోజా బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచిపెట్టడం వంటి కార్యక్రమలు చెయ్యడం వలన ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు. ఒకప్పుడు లోకేష్ ను హేళన చేస్తూ చీర గాజులు పంపించారు..ఇప్పుడు మీరు ఓడిపోయి రాష్ట్రం దాటి వెళ్ళిపోయావు కనుక మా తెలుగుదేశం పార్టీ తరుపున నీకు చీర గాజులు, మరియు కాకినాడ కాజా పంపుతున్నామన్నారు. త్వరలో అన్ని జిల్లాలు నుండి నీకు ఇలాగే పార్సిల్ పంపుతారన్నారు. కాకినాడ రూరల్‌లో తెలుగుదేశం, జనసేన, బిజెపి, కార్యకర్తలు సమిష్టి కృషి వలన నానాజీ ఎమ్మెల్యేగా 72వేల 40 మెజారిటీ వచ్చిందన్నారు. నానాజీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

### . ప్రాణవాయువు కాపాడుకుందాం
### - జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కోర్టుల ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పచ్చదనం ద్వారా పర్యావరణ పరిరక్షణ ఏర్పడుతుందని న్యాయమూర్తి అన్నారు. ఇంటింటా మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించాలని ఆయన కోరారు. పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని పర్యావరణాన్ని పరిరక్షించడంతో ప్రాణవాయువును కాపాడుకోవచ్చు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళి మోహన్ వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా పృద్వి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సాలిగ్రామ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, మాజీ ఎ.జి.పి.కె.వి.వి. సత్యనారాయణ,



న్యాయవాదులు ఐ.శ్రీరామ్, మహిళా న్యాయవాదులు దుర్గాదేవి, కళ్యాణి ఆనాల గంగాభవాని, కె.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజల గెలుపు
## - అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్



అమలాపురం, మేజర్ న్యూస్ : అభివృద్ధి జరగాలన్నా.. సంక్షేమం అందాలన్నా ఎన్డీఏ కూటమి ద్వారానే సాధ్యమని ప్రజలు నమ్మి తమను గెలిపించారని, ఇది ప్రజల గెలుపు అని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి పేర్కొన్నారు. స్థానిక మెట్ల రమణబాబు నివాసంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలు వైసిపి పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలందరికీ సంక్షేమం అందలేదని, ఒక చేత్తో పెట్టడం మరో చేత్తో లాక్కోవడం జరిగిందన్నారు. అలాగే ఏ విధంగా టాక్సులు పెంచారోనని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోని ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని, ఎక్కడా ప్రజల పక్షాన పనిచేయలేదన్నారు. గడచిన అయిదు సంవత్సరాలలో వైసిపి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రజల పక్షాన వైసిపి నిలబడి సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను ఎన్నికల క్యాంపెయిన్‌లో జిల్లాలో ప్రతీ గ్రామంలోని ప్రజలవద్దకు వెళ్ళిన తరుణంలో 2014లో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధే తప్ప.. 2019 ఎన్నికల నాటి నుండి గ్రామాలలో వైసిపి అభివృద్ధి ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. ఎన్డీఎ కూటమి 165 స్థానాలు, ఎంపి 21 స్థానాలలో విజయం సాధించిందన్నారు. అలాగే తన పుట్టినరోజున చంద్రబాబునాయుడు తన ఎంపిగా ప్రకటించారని, జిల్లాలో ఏడు అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి తీసుకువస్తానని చెప్పానన్నారు. అనంతరం మెట్ల రమణబాబు మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నించేవారిపై అక్రమంగా కేసులు పెట్టడం, దాడులు చేయడం వంటివాటిని ప్రజలందరూ గమనించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిక్కాల గణేష్, తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా స్వామి, బొర్రా చిట్టిబాబు, ఆశెట్టి అదిబాబు, నల్లా స్వామి, దున్నాల దుర్గ, బొర్రా ఈశ్వరరావు, మాకిరెడ్డి పూర్ణిమ్మ, జనసేన నాయకులు యాళ్ల సతీష్, నల్లా శ్రీధర్, ఏడిద శ్రీను, వలవల శివరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంటి హరీష్ కు శుభాకాంక్షలు టిడిపి నాయకులు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన గంటి హరీష్ మాధుర్‌ని వారి స్వగృహంలో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్‌సి సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉందుర్తి పరంజ్యోతి, మంద రాజేష్, నేదునూరి రాజకుమార్, దొమ్మేటి శ్రీను, చిర్రా నాగరాజు, సత్తాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యూ సెంచరీ పబ్లిక్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ యం. వెంకట్ ఆయన స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అలాగే తల్లిదండ్రుల తమ పిల్లలకు పర్యావరణంపై అవగాహన పెంచి వచ్చే తరానికి ఫలాలు పంచే విధంగా ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక మొక్క అయిన నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపరంజి తదితర స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన జిల్లా అధ్యక్షుడిని కలిసిన మాజీ సర్పంచ్ కొండ్రు పార్థుడు



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం కొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొండ్రు పార్థుడు బుధవారం జనసేన జిల్లా అధ్యక్షుడు మరియు పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు)ను పెద్దాపురంలో జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామస్వామి బాబు తెలుపుతూ జనసేన పార్టీ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుందని, మీ సహకారం ఉండాలని ఆయన కోరారు. మాజీ సర్పంచ్ కొండ్రు పార్థుడు తెలుపుతూ రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడం ఎంతో అభినందనీయమని, దీనికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రకృతి రక్షణతోనే జీవరాశుల మనుగడ సాధ్యం

### - డిఎఫ్ఓ ఎస్.భరణి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రకృతి రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యమని జిల్లా అటవీ శాఖ అధికారిణి ఎస్.భరణి పేర్కొన్నారు. కాకినాడ వివేకానంద పార్క్ వద్ద జిల్లా శాఖ గ్రంథాలయం నందు బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జూన్ రెండో తేదీన జిల్లా స్థాయిలో జరిగిన పర్యావరణ పోటీల్లో విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో 183 మంది విద్యార్థులు154మంది తల్లితండ్రులు, పర్యావరణ అభిమానులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అటవీ శాఖ అధికారిని ఎస్.భరణి మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనకి ఎరువులు వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాకినాడ ఉపవిద్యాశాఖదికారి కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషి చేయాలన్నారు. ప్రకృతి వనరులు సంరక్షణకు కృషి చేయాలన్నారు. సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ చామంతి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 12 నుంచి నుంచి 19వ తేదీ వరకు ప్రతి పాఠశాలలోనూ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ అధ్వర్యంలో ఇకో- క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త వై.శివప్రసాద్ జీవవైవిధ్య పరిరక్షణ కు కృషి చేయాలన్నారు. అటవీశాఖ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డాక్యుమెంటరీని ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రముఖ ఇంద్రజాలకులు జీవశాస్త్ర ఉపాధ్యాయులు వి.ఎస్.వి రమణమూర్తి పర్యావరణ పై చేసిన ఇంద్రజాలం అందర్నీ ఆకట్టుకుంది. ప్రముఖ పప్పెట్రీ శిక్షకులు పిల్లి గోవిందరాజులు మన పర్యావరణం అనే అంశం పైన చేసిన పప్పెట్రి షో అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమంలో ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త వై.శివప్రసాద్, రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు గోపి కాశీ విశ్వనాథ్, కార్యదర్శి అరిగెల బాబి, గ్రంథాలయ అధికారి ములంపాక శ్రీనివాసరావు, జాతీయ బాలల సైనిక్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎమ్.నాగార్జున, వైల్డ్ లైఫ్ బయలజిస్ట్ డి.మహేష్ బాబు, ఎన్.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో సాధారణ ఎన్నికలు

### -సజావుగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### -జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా




**కోనసీమ, మేజర్ న్యూస్ :** మార్చి 16 వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి జూన్ 6 వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికా రులు , సిబ్బంది తమకు కేటాయించిన విధులను జవాబుదారితనంతో బాధ్యతగా చిత్తశుద్ధితో చేపట్టి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. కోనసీమ జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కు ముందు రోజు నుండే ఎన్నికల పోలింగ్ సామగ్రిని తరలించడం దగ్గర నుంచి పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుని లెక్కింపు ప్రక్రియ పూర్త యిన పిదప ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు చేర్చి భద్రపరిచే వరకు రెండు రోజుల పాటు శ్రమించి తమకు అప్పగించిన బాధ్యతలు విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు ఉద్యోగులు సిబ్బంది అందరికీ అభినందనలు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రక్రియను ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణం లో నిర్వహించడానికి నిరంతరాయంగా రేయింబవళ్లు రక్షణ పరంగా కృషి చేసిన జిల్లా పోలీసు సిబ్బందికి, కేంద్ర సాయుధ బలగాలకు ధన్యవాదాలు. ప్రజా స్వామ్య వ్యవస్థలకు మరింత బలం చేకూర్చేలా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు విధి విధానాలను రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ప్రజలకు చేరవే యడంతోపాటుగా, క్షేత్రస్థాయిలో ఎన్నికల సంబంధిత సమస్యలను ప్రసారమాధ్యమాల ద్వారా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుని వచ్చి సకాలంలో సరైన నిర్ణయాలు తీసు కునేలా సహకరించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు. కోనసీమ జిల్లా వాసులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికా రులు,ఉద్యోగులు, సిబ్బంది, ఎవరి స్థాయిలో వారు కీలకంగా వ్యవహరిం చారు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు తమ వంతు సామాజిక బాధ్యత పోషించి జిల్లాలో ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా సహకరించినందుకు ధన్యవాదాలు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.

## ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజక వర్గంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించి హ్యాట్రిక్ సాధించిన నిమ్మకాయల చినరాజప్పకు అభినందనల వెల్లువ వచ్చింది. సామర్లకోట మండలం అచ్చంపేట ఆయన స్వగృగంలో ఎమ్మెల్యే రాజప్పను నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు, పార్టీ కౌన్సిలర్ లు, సర్పంచి లు, ఎంపిటీసీ లు, మాజీ కౌన్సిలర్ లు, పలు శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు తండోప తండాలుగా తరలి వచ్చి పూల మాలలు వేసి, దుస్సాలువాలు కప్పి ఘనంగా అభినదించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ రానున్న అయిదేళ్ల కాలంలో నియోజక వర్గం అభివృద్ధి విషయంలో మీరంతా నాతోపాటే ఉండి పూర్తి సహకారన్ని అందించడం ద్వారా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## సామర్లకోటలో భారీ వర్షం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** నైరుతి రుతుపవనాలు ప్రభావంతో సామర్లకోట పట్టణ, మండలాల్లో బుధవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా పలు కాలనీలో డ్రైనేజీలు నిండి వాన నీరు రోడ్డు పైకి చేరింది. దీంతో పెద్ద ఎత్తున రోడ్లపై నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. నైరుతి రుతుపవనాలు కోస్తాంధ్ర మరి కొన్ని ప్రాంతాలు మరియు పశ్చిమమధ్య,వాయువ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలోకి మరింత విస్తరించాయని విశాఖ తుఫాను హెచ్చరికలకేంద్రం,విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి సునంద వెల్లడించారు. దీనితో పాటుగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా నైరుతి బంగాళాఖాతంకి ఆనుకుని దక్షిణకోస్తా-ఉత్తర తమిళనాడు ప్రాంతంలో ఆవర్తనం కొనసాగుతుందన్నారు. వీటి ప్రభావంతో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నట్లు ఆమెతెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## హుస్సేన్‌పురంలో ఘనంగా మదుగులమ్మ జాతర ఉత్సవాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామదేవత అయిన మదుగులమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తనయులు రంగనాగ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగనాగ్ ఆలయ కమిటీ నాయకులు సాధారంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన ఆలయంలో జరిగిన అమ్మవారి పూజల్లో పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. జాతర సందర్బంగా చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టు కున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 9వ తేదీ ఆదివారం ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ నాయకులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఇంకా ఆలయ కమిటీ నాయకులు పుప్పాల నాయుడు, పుప్పాల శ్రీను, కోట అప్పారావు, పుప్పాల అప్పారావు, చల్లా బుజ్జి, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో ఆది నుంచి చివరి వరకు భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికి కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ అంతా అందరికి సహకారంతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేసామన్నారు. మే 13న జరిగిన పోలింగ్ ప్రక్రియ, జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో అంకితభావం, నిబద్ధతతో వ్యవహరిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో జిల్లాలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహంచడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలోను ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ కొనియాడారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియతో పాటు ఈసీఐ నూతనంగా ప్రవేశపెట్టిన హెూం ఓటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం వివిధ బృందాలకు, ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు, రెవిన్యూ శాఖాధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, ఏఆర్ఓలు, సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఈఆర్ వోలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్ లు, సెక్టార్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్లు, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, యంపిడివోలు, తదితరులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హృదయపుర్వకం అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే చినరాజప్పకు పలువురు అభినందనల వెల్లువ

### - ఎమ్మెల్యే చినరాజప్పను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు



**పెద్దాపురం, రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజార్టితో ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించి, హ్యాట్రిక్ సాధించిన నిమ్మకాయల చినరాజప్పకు అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం పెద్దాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తండోపతండాలుగా పెద్దాపురం నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే చినరాజప్పకు పూలమాలలు వేసి దుశ్శాలువలు వేసి ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు మరియు పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) ఎమ్మెల్యే చినరాజప్పను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ రానున్న ఐదేళ్ళ కాలంలో నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా కృషి చేస్తానని దానికి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తనతోపాటు ఉండి సహకారం అందించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, మండల టిడిపి అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, టిడిపి కౌన్సిలర్ యర్రా శ్రీను, సేనపతి రామ్ మనోహర్ లోహియా, కడియం శ్రీను, దేవళ్ళ సతీష్, జల్దాని బాబీ, దేవళ్ళ బోస్, మొయిళ్ళ కృష్ణమూర్తి, గుమ్మళ్ళ రామకృష్ణ,పడాలరాఘవ,పేకేటి వెంకటేశ్వర రావు,పలువురుటిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా తీర్పుకు కృతజ్ఞతలు

### - పెత్తందారులపై బలహీన వర్గాల ఘనవిజయం - ముప్పా శ్రీనివాస్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పెత్తందారులకు, బడుగు బలహీనవర్గాలకు మధ్య జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించడం జరిగింది అని, ఇది ప్రజా తీర్పు అని, ముఖ్యంగా రంపచోడవరం నియోజకవర్గంలో ఎన్డిఏ కూటమికి మద్దతుగా నిలిచి విజయానికి కృషి చేసిన ప్రజాతీర్పుకు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలో కూటమి అఖండ విజయాన్ని సాధించింది. రంపచోడవరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి మిరియాల శిరీష దేవి ఘన విజయం సాధించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు నేతృత్వంలో, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముందుచూపుతో అన్ని విధాలుగా అలోచించి ప్రజలు భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు చంద్రబాబు అని, అలాంటి వ్యక్తికి ముఖ్య మంత్రి పదవి సరైనది అని రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారు అని ఆయన కొనియాడారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఇబ్బందులకు గురి అయిన ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రజల కోసం తన వంతు పోరాటం చేసారని ఆయన అన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తలకు, టీడీపీ అభిమానులకు, ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ గోడేటి రవి కుమార్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్ నాయకులు పసుపులేటి రాంబాబు, భద్రాచలం పట్టణ అధ్యక్షులు ఎస్.కె.అజీమ్, టీడీపీ నాయకులు కోడి కాంతారావు, తుర్రం సూర్యం, ఊకె ముత్తయ్య, ముప్పా రాము, వీర్రాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం సత్య దేవుడిని దర్శించుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఉదయం నుండి జగ్గంపేట మండలం ఇర్రిపాకలో తన స్వగృహంలో అభిమానుల తాకిడితో శుభాకాంక్షలుతో కోలాహలంగా మారింది. ఉదయం స్వగ్రామంలోని ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని, భూదేవి శ్రీదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని అక్కడ నుండి భూదేవి శ్రీదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని అక్కడ నుండి కుటుంబ సమేతంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనం చేసుకున్నారు. తీర్థ ప్రసాద స్వీకరించి వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలోపలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..



సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రస్తుత కాలుష్య కోరల నుంచి పర్యావారణాన్ని పరి రక్షించాల్సిన అవసరం అందరిపైనా ఉన్నదని సామర్లకోట రైల్వే స్టేషన్ సుపరిండెంటెంట్ శ్రీధర్, రైల్వే వైద్యులు డా. చెన్నకేశవ రెడ్డి, స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్ ఎం వి రాజు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం స్థానిక రైల్వే స్టేషన్ లోనూ, బచ్చు ఫౌండేషన్ ఉన్నత పాఠశాల లో బుధవారం నిర్వహించారు. స్టేషన్ ఆవరణలోనూ, పాఠశాల ఆవరణలో లోనూ మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు స్థానిక వీదుల్లో, ప్లాట్ఫారాలపై పర్యావరణ పరిరక్షనపై అవగాహనా ర్యాలీ, సిబ్బందితో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా కాలుష్యం కారణంగా పర్యావారణానికి హాని కలుగుతున్నందున గాలి, నీరు, పరిసరాల కాలుష్యాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండి పరిసరాలకు హాని కలగకుండా చూడాలన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేదించాలన్నారు ఈ అంశాలపై ప్రయానీకులకు అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఏఎల్‌వి కుమారి,కె శ్రీనివాస్, రైల్వే చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ కల్యాణి, ఐవోడబ్ల్యూ రవికాంత్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లరి వైకుంఠం, పిబ్రహ్మానందం, భద్రమ్మ, ఏ శ్రీవల్లి, శేషారత్నం, పలువురు విద్యార్డులు, రైల్వే ఆసుపత్రి, స్టేషన్, ఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### -ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మనందరిది

### -డా.ఎం.శ్రీనివాసరెడ్డి



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ది.05-6-2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రాంగణంలో మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్స్ లర్. డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి మొక్కలు నాటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చని ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మనందరిది అని మనం పుట్టింది మొదలు మట్టిలో కలిసే వరకు అనునిత్యం మనం ప్రకృతితో మమేకం అయి ఉంటాం అని మనకు ఆహారానికి, నివాసానికి, ఎన్నో అవసరాలకు ప్రకృతి నుండి తీసుకుంటున్నాము అని అటువంటి పర్యావరణాన్ని మన స్వార్థంతో నాశనం చేయడం తగదు అని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రో. వి.సత్యనారాయణ, అడ్మిషన్స్ డైరెక్టర్ డా.ఏ.రామకృష్ణ, జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ. శుభాకర్ రెడ్డి, రెడ్డి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణపాలన వచ్చింది

## -ఉప్పరగూడెంలో సంబరాలు చేసుకున్న శ్రేణులు



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సువర్ణపాలన సాధ్యం చేయడానికి తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. 4వ తేదిన జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ అత్యధికమైన మెజార్టీతో విజయం సాధించడంతో బుధవారం గోపాలపురం స్థానిక ఉప్పరగూడెం గ్రామంలో దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిశేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని.. చంద్రబాబు రాకతో రాష్ట్రానికి మంచి పాలన అందుతుందని అన్నారు. ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, జ్యేష్ఠ శ్రీధర్, మల్లిపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా బుధవారం గ్రంధాలయంలో గ్రంధాలయ శాఖాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా గ్రంధాలయ కార్యదర్శి వాట్సప్ ద్వారా పంపిన నీతి కథలను వినిపించడం జరిగింది. ఉపాధ్యాయులు జి.లక్ష్మీనారాయణ విద్యార్థులకు తెలుగు వ్యాకరణం, గణితంపై వివరించడం జరిగింది. దీనిలో భాగంగా పుస్తక సమీక్ష, పుస్తకాలు చదవడం, స్పోకెన్ ఇంగ్లీష్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంధాలయ పాఠకులు బి.రామారావు, వానపల్లి సత్యనారాయణ, పి.కామరాజు సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.




# నీట్-2024 ఫలితాలలో సత్తా చాటిన ఆదిత్య విద్యార్థులు

## - ఓపెన్ కేటగిరీలో వి.సృజన్‌కు 115వ ర్యాంకు

**కాకినాడ,మేజర్‌న్యూస్:** నీట్-2024 ఫలితాలలో 715/720 మార్కులతో వి.సృజన్ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 115వ ర్యాంకును సాధించి ఆదిత్య విద్యా పటిమను జాతీయస్థాయిలో ఇనుమడింపచేసారని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి తెలిపారు. ఎన్.టి.ఎ. వారు ప్రకటించిన నీట్-2024 ఫలితాలలో 710/720 మార్కులతో ఎన్.హెచ్.డి. శ్రావణ సత్య రవి కిరణ్ 411వ ర్యాంకు, 705/720 మార్కులతో ఎమ్.విశ్వంత్ 104వ ర్యాంకు మరియు ఎమ్. నైమిత రాణి 382వ ర్యాంకులను సాధించారని దీపక్ రెడ్డి తెలిపారు. ఆలిండియా నీట్-2024 ఫలితాలలో 700 పైన 4 గురు, 650 పైన 19 మంది, 600 పైన 36 మంది, 550 పైన 72 మంది విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి, ఒకే క్యాంపస్ నుండి 100 మెడికల్ సీట్లతో ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో 'ఆదిత్య' అగ్రగామియని ఋజువు చేసుకొందని, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థికి తగినన్ని టెస్ట్‌లతో ప్రాక్టీస్ చేయించామని తెలియజేశారు. ఈ సందర్భంగా విజేతలను ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు అడ్మిషన్లు ఆదిత్య గంగరాజు నగర్ మరియు మారికవలస, విశాఖపట్నంలో ప్రారంభించారని తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, ప్రిన్సిపాల్స్ జె.మొయిన, పి.సత్యనారాయణ రెడ్డి, కోఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్,అకడమిక్‌డైరక్టర్ ఎస్.వి.రాఘవరెడ్డి, ఎస్.పి.గంగిరెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్‌ఎమ్.ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలోగల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను,ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపక వర్గాన్ని అభినందించారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

### -ఎఫ్ఆర్వో అబ్బాయి దొర



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి మడకం అబ్బాయి దొర పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొనిరేంజ్ పరిధిలోని రాజవొమ్మంగి పి హెచ్ సి ఆవరణలోబుధవారం ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక వైద్యులు, ఫారెస్ట్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి మడకం అబ్బాయి దొర, వైద్యాధికారి, ఫారెస్ట్ సెక్షన్ అధికారి బాలాజీ,, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లుఎం .సూర్య ప్రసాద్ , కె. రామకృష్ణ ,జి .ఉమా మహేశ్వర రెడ్డి, బేస్ క్యాంపు సిబ్బంది,మెడికల్ సిబ్బంది ఉన్నారు.

## దోమల నియంత్రణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలి



### ప్రతి ఇంటి పరిసరాల్లో మురుగునీట నిల్వ లేకుండా శుభ్రం చెయ్యాలి

### .. డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కే.హరిబాబు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యాధుల ప్రభలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కే.హరిబాబు అన్నారు.మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలపై బుధవారం కంబాలపేట యుపిహెచ్సి లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కే.హరిబాబు మాట్లాడుతూరానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి సంవత్సరం జరుపుతున్నట్టుగానే ఈ సంవత్సరం కూడా తూర్పు గోదావరి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకుమలేరియా నియంత్రణపై విస్తృత అవగాహన కల్పిస్తున్నమన్నారు. ప్రతి పీ హెచ్ సి, సబ్ సెంటర్, విలేజ్ వార్డ్ సచివాలయం పరిధిలో బ్యానర్స్ ప్రదర్శించి నీటి నిల్వలు తొలగించాలని, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని, వాడేసిన పాత టైర్స్, వాడేసిన కొబ్బరి బోండాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేలా అవగాహన కలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ వెంకటేశ్వర రావు, ఎస్ యూ ఓ కల్నల్ సింగ్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన దేవుని ఆదాయం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మారింది. కూటమి తరపున టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతున్నారు. ఆయన మేనిఫెస్టోలో ప్రతి ఏటా రైతుకు 20 వేల రూపాయల సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇది దేవుడు భూములకు బాగా పనికి వచ్చింది. ఈ భూములను కౌలుకు తీసుకునేందుకు రైతులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. బుధవారం మండల కేంద్రం కరపలోని దేవాదాయ శాఖకు చెందిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి 19.67 ఎకరాలు, వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించి 15.83 ఎకరాలకు బహిరంగ వేలం నిర్వహించారు.

మూడేళ్ల క్రితం నిర్వహించిన ఈ భూములకు రామలింగేశ్వర స్వామి ఆలయానికి 4 లక్షల 18 వేల రూపాయల ఆదాయం రాగా బుధవారం 5లక్షల24 వేల రూపాయలు సమకూరింది. అదేవిధంగా వేణుగోపాలస్వామి భూములకు గతంలో 4 లక్షల 35 వేలు రాగా ప్రస్తుతం 5 లక్షల 84 వేల 100 రూపాయలు వచ్చింది.

రైతులకు ప్రభుత్వం సహాయం చేస్తుంది అన్న నమ్మకంతో ఈ భూములు కౌలుకు తీసుకునేందుకు వచ్చామని పలువురు కౌలు రైతులు వెల్లడించారు .ఈ వేలం పాటలకు పర్యవేక్షకునిగా ఆ శాఖ కాకినాడ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్రకుమార్ హాజరయ్యారు. ఆలయ ఈవో కే తిరుమల రవితేజ ఆధ్వర్యంలో జరిగిన ఈ బహిరంగ వేలానికి ఇతర ఈవోలు వడ్డాది సత్తిబాబు, చీమలకొండ వెంకటరమణమూర్తి, సిబ్బంది రఘుబాబు, కుమార్, చీర్ల శ్రీనుబాబు హాజరు అయ్యారు. పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు. జనసేనకు చెందిన రైతులు ఈ భూములు ఎక్కువగా వేలంపాటలో దక్కించుకున్నారు.

## అనంతబాబు విషకౌగిలి నుండి రంపచోడవరం కాపాడిన ప్రజలకు

### ధన్యవాదాలు బిజెపి ప్రధాన కార్యదర్శి పాయ వెంకయ్య



**కూనవరం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పదేళ్ల నుండి ఎమ్మెల్సీ అనంత బాబు విష కౌగిలి నుండి నలిగిపోయిన ప్రజలు ఎన్ డి ఏ అసెంబ్లీ అభ్యర్థి శ్రీమతి మిరియాల శిరీష దేవి గారుని గెలిపించి ప్రజలను నియోజకవర్గ విముక్తి కలిగించారని %మీరూ, వీూ% కి ఓటేసిన ప్రజలకు ఎన్డీఏ కార్యకర్తలకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య కృతజ్ఞత తెలిపారు. బిజెపి అభ్యర్థి అయినా శ్రీమతి కొత్తపల్లి గీత గారు గెలవ పోవడం బాధాకరమని గెలుపు ఓటములపై సమక్షించి. భవిష్యత్తులో ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతో సీఎం చంద్రబాబు గారు నాయకత్వంలో నిర్వాసితుల సమస్య పరిష్కరించడానికి బిజెపి కృషి చేస్తుందని పాయం వెంకయ్య తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - చెట్లు పెంపకం బాధ్యతగా చేపట్టాలి



గోపాలపురం, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఉపాధ్యాయులు నినదించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గోపాలపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సోమశేఖర్ వారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణకై పలు సూచనలు చేశారు. 'ప్లాస్టిక్ వినియోగం వద్దు", "ప్లాస్టిక్‌ని నిషేధిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా కాలుష్యాన్నినివారించడానికిమొక్కలు నాటాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. రత్నరాజు, దుర్గా ప్రసాద్, జె. ప్రభాకర్ రావు, కే.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, డి.రాజు, వి.ప్రసాద్, సుహాసిని, సూర్యనారాయణ, బెనర్జీ, వి.ఎస్.ఎస్. ప్రసాద్, రిజ్వాన్, దుర్గయ్య, ఎన్.నర్సశ్రీ, కే.రత్నకుమారి, ఏ.జోత్స్నా, సిఆర్పి. కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రిని సక్రమంగా భద్రపరచాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా వినియోగించిన ఈవీఎం, వీవీప్యాట్స్, ఇతర ఎన్నికల సామాగ్రిని సక్రమంగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు.సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కాకినాడ జిల్లాలో సక్రమంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తికావడంతో అధికారులు ఎన్నికల సామాగ్రిని భద్రపరిచే ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో బుధవారం కాకినాడ జేఎన్టీయూలో ఉన్న ఈవీఎంలు, వీవీప్యాట్స్, ఇతర ఎన్నికల సామాగ్రిని ఆయన నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో తరలిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్..జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవీఎం గోదాంలో భద్రపరుస్తున్న ఈవీఎంలు, వీవీప్యాట్ లను, జిల్లా ఖజానా కార్యాలయంలో భద్రపరుస్తున్న ఇతర ఎన్నికల సామాగ్రిని ఆయన..జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తైన అనంతరం ఎన్నికల సామాగ్రిని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సురక్షితంగా భద్రపరచడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికల సామాగ్రి అంతటిని సక్రమంగా భద్రపరచాలన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్ లను కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవీఎం గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా భద్రపరచాలన్నారు. అదేవిధంగా ఇతర ఎన్నికల సామాగ్రిని జిల్లా ఖజానా కార్యాలయంలో భద్రపరచాలన్ని ఆయన అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పే నాయక్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అత్యవసర సమిష్టి బాధ్యత

### - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సత్యపద్మజ





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ మరియు ఎం.ఎస్.ఎన్. ఎయిడెడ్ జూనియర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఉదయం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విజయ కుమారి అధ్యక్షతన జరిగిన మొక్కల నాటే కార్యక్రమం, మొక్కల దత్తత మరియు ఇండోర్ మొక్కలు పంపిణీ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ సోషల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.సత్యపద్మజ మాట్లాడుతూ నేటితరాలుకు, భవిష్యత్తు తరాలకు "నివాస యోగ్యమైన భూమి"గా ఈ భూమి కొనసాగాలంటే పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. వృక్ష సంపదను పెంచి, కాపాడడమే ఈ విశ్వానికి చేసే "అతిపెద్ద మేలు"అని, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, సంరక్షించే బాధ్యతలను స్వీకరించాలని పిలుపునిచ్చారు. కళాశాల క్యాంపస్ ని పచ్చదనంతో అద్భుతంగా తీర్చిదిద్దిన కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విజయకుమారికి అటవీ శాఖ తరుపున సత్య పద్మజ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు కె.ఎస్.నాగేంద్ర కుమార్, పోతురాజు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు గౌతమ్ వరప్రసాద్, ఆరిఫ్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి హామీల అమలుకు క్యాబినెట్ మంత్రిని నియమించాలి

## - పౌరసంక్షేమ సంఘం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడనున్న 16వ నూతన ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ప్రకటించిన 8పేజీల మ్యానిఫెస్టోలోని 98 అంశాలపై పౌర సంక్షేమ సంఘం ప్రత్యేక పరిశీలన నిర్వహించింది. అధోగతి చెందిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులంటూ కాలహరణం చేసిన తెలంగాణ ప్రభుత్వం తరహాలో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హామీలను కార్యాచరణలోకి తెచ్చే విధంగా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారనంతరం అమిత ఆశలు పెట్టుకున్న ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రక్రియను నిరంతరం చేపట్టాలన్నా రు. ఇందుకోసం కేబినెట్ హోదామంత్రి నిర్వహణ వుంచాలన్నారు. 164 స్థానాలతో కూటమి ప్రభుత్వ పగ్గాలు చేపట్టనున్నందున సంఖ్యాపరంగా 10% శాతం నిర్మాణాత్మక ప్రతిపక్షం ఏర్పడనందున అధికార కూటమి కి 60%శాతం ప్రతిపక్ష పార్టీకి 40% శాతం పౌర ఓటింగ్ షేర్ వచ్చినందున ఆ 40 శాతం ప్రజలే ప్రతిపక్షం బాధ్య తలను బహిరంగ సమాజంలో తగిన పర్యవేక్షణ చేసుకుంటారన్నారు.

అసెంబ్లీలో ప్రతిపక్షం లేనందున నిర్లక్ష్య ధోరణి లేకుండా హామీలను జవాబుదారీగా అమలు చేసేందుకు ప్రయత్నం చేసి ఆ 40శాతం ప్రజల మన్ననలు కూడా పొందే విధంగా పాలన జరగాలని పౌరసంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. మ్యాని ఫెస్టోలోని 98 అంశాల ను ప్రతి 6నెలలకోసారి అఖిలపక్షవేదిక ద్వారా సమీక్ష చేపట్టి పౌరసంఘం కరపత్రం విడుదల చేస్తుందన్నారు. అమలు చేయాల్సిన హామీల జాబితాను విడుదల చేసారు.

మెగా డీఎస్సి నోటిఫికేషన్ ప్రకటించి టీచర్ ఉద్యోగాలు భర్తీ; రూ.4 వేల వంతున వితంతు, వృద్ధాప్య పెన్షన్ 2024 ఏప్రిల్ నుంచి పెంచుతామన్న ఫించన్ లెక్కించి జూలై నెల ఫించన్‌తో కలిపి ఇవ్వా లని; బిసి, ఎస్సి, ఎస్టి, ముస్లిం మైనారిటీలకు 50 సంవత్సరాల వయస్సు అర్హ తతో ఫెన్షన్లు మంజూరు, పూర్తి వైకల్య దివ్యాంగులకు రూ.15 వేలు, దివ్యాంగులకు రూ.6వేలఫించన్; 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ నెలకు రూ.15 వేలు; మహిళా సంఘాలకు రు.10లక్షల వడ్డీ లేని రుణాలు; ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం; యువతకు 5ఏళ్లలో 20లక్షలు, ఏటా 4లక్షల ఉద్యోగాల కల్పన; నిరుద్యోగులకు రు.3వేల భృతి; ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు; రైతుకు రూ.20 వేల పెట్టుబడి; వాలంటీర్లకు రు.10వేల వేతనం; పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం.. విదేశీ విద్యా పథకం; చెత్త పన్ను రద్దు; అగ్రి గోల్డ్ బాధితులకు డిపాజిట్ సొమ్ములు ఇవ్వడం; హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు; 50వేల ఆదాయ దేవాలయ అర్చకులకు రు.15వేలు; ఇతర అర్చకులకు రు.10 వేలు; ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య భీమా; బిపి, షుగర్ వంటి నాన్ కమ్యూనిటీ వ్యాధులకు ఉచితంగా మందులు; సహజ మరణానికి రు.5 లక్షలు, ప్రమాద మరణానికి రు.10 లక్షల భీమా; డ్రైవర్ల వాహనాలకు 5శాతం పైబడిన వడ్డీ సబ్సిడీతో రు.4లక్షల రుణాలు; వాహనాల పై గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు; అసంఘటిత కార్మికులకు భీమా; వ్యవసాయానికి 9గంటల ఉచిత విద్యుత్; జిల్లాల వారీగా ఎస్సి వర్గీకరణ; సబ్ ప్లాన్ నిధులతో ఎస్సి, ఎస్టి ప్రాంతాల అభివృద్ధి; ఏజెన్సీ లో ఆదివాసీ ఉపాధ్యాయ నియామకం; ఎస్సి, ఎస్టి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ; సిపిఎస్ జిపిఎస్ పరిష్కారం; మత్స్యకారులకు సముద్ర వేట విరామ సమయం లో రు.20 వేలు; స్వర్ణకారుల కార్పోరేషన్ ఏర్పాటు; పంచాయితీ లకు ఆర్థిక సంఘం నిధుల జమ; కర్నూలులో హైకోర్టు బెంచ్, విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి; విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు; కోటిపల్లి నరసాపురం రైల్వే నిర్మాణం, ప్రజారాజధానిగా అమరావతి పునః నిర్మాణం; గ్రామ మండల జిల్లా రహదారులకు రోడ్లు; జీవో 117 రద్దుతో మూసేసిన ప్రభుత్వ పాఠశాలలు పునరుద్దరణ.. గంజాయి డ్రగ్స్ మాద ద్రవ్యాల నిర్మూలనకు 100 రోజుల్లో యాక్షన్ ప్లాన్.. సామా న్యులకు ఉచితఇసుక తదితర అంశాలు మ్యానిఫెస్టోలో వున్నాయని పౌర సంఘం తెలియజేసింది. ఈ హామీలకు మూడు రాష్ట్ర ప్రభుత్వా ల బడ్జెట్ అవసరం అవుతుందని, కేంద్రంలో భాగస్వామిగా వున్నందున ప్రత్యేక హోదా విభజన హామీలు, అదనంగా నిధులు ప్రత్యేక ప్యాకేజీ తీసుకురాగలరన్న నమ్మకంతో ప్రజలున్నారన్నారు. వారి నమ్మకాన్ని కూటమి గెలిపించాలని కోరారు.

## జనసేన విజయంతో తుమ్మలపల్లి హర్షం



జగ్గంపేట, మేజర్ న్యూస్ : జనసేన పోటీ చేసిన అసెంబ్లీ స్థానాలు 21, పార్లమెంటు స్థానాలు రెండు కైవసం చేసుకోవడంతో జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. జనసేన పోటీ చేసిన ప్రతి చోట క్లీన్ స్వీప్ చేయడం అభినందనీయమన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ గెలుపు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబును తుమ్మలపల్లి రమేష్ కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా కాకినాడ ఎంపీగా గెలుపొందిన తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, పెద్దాపురం ఎమ్మెల్యేగా గెలుపొందిన నిమ్మకాయల చినరాజప్పను రమేష్ కలిసి అభినందించారు.

## పర్యావరణంపై చిత్రలేఖనం పోటీలు



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని యాసలపు సూర్యారావు భవనంలో పిసిసి ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దా శ్రీనివాస్ పర్యవరణాన్ని పరిరక్షించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఆయన తెలుపుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందని, మొక్కలు పెంచడంలో పర్యావరణాన్ని పరిరక్షించగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కోశాధికారి కూనిరెడ్డి రవికుమార్, మంజుల, అమృత, సాయి, పవన్, సాయిరామ్, మణికంఠ, బంగారం, నేహా, పూజిత, తదితరులు పాల్గొన్నారు.